## మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం హామీలను అమలు చేస్తున్నాం



**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త -వైద్యం :** నెల్లూరు నగరంలోని జెండా వీధిలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన ఘనమైన విషయాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వెళ్లి భరోసా కల్పించడమే సుపరిపాలనలో తొలి అడుగు యొక్క లక్ష్యమని అన్నారు. మా పాలనలో ఇది తొలి అడుగు మాత్రమేనని ఇంకా చేయాల్సినవి ఉన్నాయని అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను జగన్‌మోహన్‌రెడ్డి రద్దు చేశారని అన్నం పెట్టే లక్ష్యం లేని వారు రాజు ఎలా కాగలరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. తెలుగుదేశం పార్టీ తల్లికి వందనం ఇవ్వలేదని విమర్శించారని ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని అన్నారు. విద్యను అందరికి పంచిపెట్టాలని మన బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని అందుకే ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందిని చదివిస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను పెంచి ఇచ్చామని అన్నారు. దీపం పథకం కింద ఇప్పటికే ఒక సిలిండర్ అందజేశామని రానున్న రోజుల్లో మిగిలిన రెండు సిలిండర్లను ఫలానా రోజు అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నామని చెప్పివేస్తామని అన్నారు. మెగా డీఎస్సీ అమలు కాకుండా ఎన్నో కేసులు వేశారని, మెగా డీఎస్సీకి లీడల్ క్లియరెన్స్ తీసుకొని వచ్చామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ఆగష్టు 15 నుంచి అమలు కాబోతుందని అన్నారు. కేవలం సంక్షేమాలతో రాష్ట్ర భవిష్యత్తు బాగు పడిపోదని, ఇవి కేవలం మసలిక సదుపాయాల కోసమేనని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే అభివృద్ధి జరగాలని పరిశ్రమలు రావాలని వీటి కోసం చంద్రబాబునాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యొక్క నిర్వాకం వల్ల ఫ్రాంక్లిన్ టెంపుల్ రన్ అదా నీ డేటా సెంటర్‌లు అమర్ రాజా బ్యాటరీస్ వంటి ఎన్నో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు. పరిశ్రమలకు గత ప్రభుత్వంపై నమ్మకం లేని పరిస్థితులని తిరిగి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని రానున్న రోజుల్లో మన బిడ్డల భవిష్యత్తు బంగారు బాటకానుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ చిత్రపటంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుపుతామని అన్నారు. కార్యక్రమంలో జాఫర్ షరీఫ్, మైనుద్దిన్, నన్నే సాహెబ్, ఇంతియాజ్, రబ్బాని, జాఫర్, నౌషాద్, ఖలీల్, కాలేశా తదితరులు పాల్గొన్నారు.

## తిరుపనాయుడు పల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు



**చేజర్ల జులై 12 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని తిరుపతి నాయుడు పల్లి గ్రామంలో శనివారం సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మండల పార్టీ అద్యక్షులు షేక్ సిరాజ్‌ద్దీన్ ఆద్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం షేక్, సిరాజుద్దీన్ మాట్లాడుతు రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్బ ంగా ప్రజలకు అనేక సంక్షేమం అబివృద్ధి కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. సంక్షేమ, అభివృద్ధికి సంబందించి కరపత్రాలను ఇంటింటికి వెళ్ళి పంపిణి చేశారు. గ్రామాలలో ఇంటింటింకి తిరుగుతున్న సమయంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపిస్తుందని అన్నారు. రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చేజర్ల మండలానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు రాలి లక్ష్మీనరసారెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, నూతేటి అంకయ్య, బారత్ మహాసేన నాయకులు జువ్విగుంట బాబు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరం




**కలువాయి జులై 12 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ వస్తువులను ,కవర్లను వస్తువులు వాడడం వల్ల ఆరోగ్యానికి పెను ప్రమాదం పొంచి వుందని ఎన్‌సిసిఆఫీసర్ జి.పెంచల పుల్లయ్య తెలిపారు. 24 వ ఆంధ్రాబెటాలియన్, కమేండిగ్ కల్నల్ డి.కరంచంద్ ఆదేశాల మేరకుబి.వి ఎన్ఆర్ జడ్‌పి హైస్కూల్ ప్లస్ అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్ జి .పెంచలపుల్లయ్య ఆద్వర్యంలో పేపర్ బ్యాగ్‌డే అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహిం చారు. ఎన్‌సిసి విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తు ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను నినాదాల రూపంలో వివరించారు. అనంతరం బస్టాండ్ కూడలలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు. ప్లాస్టిక్ ఎప్పటికి శిథిలం అవని పదార్థాలను ,అవి తీసుకున్నజంతు జీవరాసులుసైతం మృతి చెందుతాయని భూమిలో సైతం ప్లాస్టిక్ కలిసి పోవని తెలియజేశారు. పేపర్‌తో తయారు చేయబడిన , అదే విధంగా జూట్ సంచులను వాడినట్లు అయితే ప్లాస్టిక్ పదార్థాల కాలుష్యం నుండితప్పించుకోవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో ఎన్‌సిసి విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని మెగా ర్యాలీని నిర్వహించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి



**మనుబోలు జులై 12 ప్రభాతవార్త :** మండలంలోని కొండూరు సత్రం పవర్ గ్రిడ్ సమీపంలో నెల్లూరు వైపు వెళ్ళే జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం నాడు చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న ఎస్ఐ శివరాకేష్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతి చెందిన వివరాలు తెలియాల్సి ఉంది పోస్టుమార్టరం నిమిత్తం మృతదేహాన్ని గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.

## టీ చాలా బాగుంది....

### టీ దుకాణ దారుడుకి కాంప్లిమెంట్ ఇచ్చిన ఎమ్మెల్యే



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త :** జొన్నవాడలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి .ఓ టీ దుకాణంలో టీ త్రాగి .. టీ చాలా బాగుందంటు కాంప్లిమెంట్ ఇచ్చింది. దుకాణ దారుడి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. దుకాణదారుడు టీకి డబ్బులు వద్దని చెప్పగా ఉచితంగా టీ వద్దని చెప్పి డబ్బులు ఇచ్చింది. నాయకులకు ,కార్యకర్తలకు అందరికి టీ ఇప్పించి. దుకాణ దారుడి క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. టీ బాగుందంటు కాంప్లెమెంట్ ఇచ్చారు. కామాక్షమ్మ తల్లి దయతో నీ వ్యాపారం బాగా జరుగుతుందని ఆమె ఆకాంక్షించారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

- 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు



**నెల్లూరు క్రైమ్, జూలై 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గంజాయిని సమూలంగా నిర్మూలించే చర్యల్లో భాగంగా రైలు ద్వారా ప్రయాణికుల రూపంలో గంజాయిని రవాణా చేస్తున్న వ్యక్తులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నెల్లూరు రైల్వే పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో గూడూరు రైల్వే స్టేషన్‌లో తమిళనాడుకు చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి రూ. 1,20,000 విలువచేసే 12 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను నెల్లూరు రైల్వే డిఎస్పి జి.మురళీధర్ శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు నెల్లూరు రైల్వే సీఐ ఏ. సుధాకర్ ఆధ్వర్యంలో గూడూరు రైల్వే ఎస్సై చెన్నకేశవ సిబ్బందితో కలిసి గూడూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపడుతుండగా టాటా నగర్ ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైలు నుండి దిగిన తమిళనాడు రాష్ట్రం తిరువూరు పట్టణానికి చెందిన హరిహరన్ అనే వ్యక్తిఅనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద తనిఖీలు చేయగా ప్యాకెట్లలో రంగా ప్యాకింగ్ చేసిన 12 కిలోల గంజాయిని గుర్తించారు. గూడూరు తాసిల్దార్ సమక్షంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయిని రవాణా వెనుకున్న ముఖ్యమైన వ్యక్తుల వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన రైల్వే సీఐ సుధాకర్, గూడూరు నెల్లూరు రైల్వే ఎస్సైలు చెన్నకేశవ, కొండయ్య పీసీలు కిరణ్, వెంకటేశ్వర్లు, రవి లను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి అక్రమ రవాణా పై రైలులో తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో మోసం

- వేదయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసిన ముక్కు రాధాకృష్ణ గౌడ్



**నెల్లూరు క్రైమ్, జూలై 12, ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ ఇతరులతో కలిసి వేదయపాలెం సీఐ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఎన్నో ఏళ్లుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎంతో హుందాగా జరుపుకుంటూ అమ్మకందారులు కొనుగోలుదారులు మధ్య వర్తులు కలసి మెలసి మంచి సహృద్భావ, ప్రేమ పూర్వక వాతావరణంలో ఎంతో నమ్మకంతో, విలువలతో కూడిన వ్యాపారం జరుగుతూ ఉండేదని, నేడు కొంతమంది మోసగాళ్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రవేశించి ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా మూడు నకిలీ డాక్యుమెంట్లు, ఆరు దొంగ ప్లాట్లు అన్నట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించి తమవి కాని ప్లాట్లను నకిలీ డాక్యుమెంట్లతో అమ్మకాలుకు పాల్పడుతూ విచ్చలవిడిగా చలరేగిపోతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం దృష్టికి ఇటీవల కృష్ణారెడ్డి అనే వ్యక్తి చేస్తున్న మోసాలలో కొన్ని తమ దృష్టికి వచ్చాయని అందులో ఒకటి కందుకూరు శ్రీనివాసులుకు దొంగ ప్లాట్లను విక్రయించి డబ్బులు కట్టించుకున్న తర్వాత ప్లాటును రిజిస్ట్రేషన్ చేయకుండా మొహం చాటేసి మోసం చేశారని, ఇదేమని అడిగితే దౌర్జన్యం చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని, తీరా ఆ ప్లాటుకు సంబంధించిన వివరాలు సేకరించగా ఒరిజినల్ ఓనర్లు ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. వారు సైతం ఈ నకిలీ ముఠాపై కోర్టులో దావా వేసినట్లు తాము గుర్తించామని కావున పై విషయాలన్నీ కూడా సంబంధిత పోలీస్ అధికారులు దృష్టికి తీసుకెళ్లామని తద్వారా బాధితుడికి తగు న్యాయం చేయాలని కోరామని చెప్పారు. మునుముందు ఇంకా వీటిపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని దోషులను కఠినంగా శిక్షించే వరకు పోరాడుతామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. దనేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాసులు జిల్లా నాయకులు జే. అవినాష్, ఎం. రవి ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సేవలోని ఆత్మసంతృప్తి నిర్మల్ కుమార్




**నెల్లూరు రూరల్, జూలై 12, ప్రభాతవార్త :** పేదలకు సేవ చేయడంలోనే ఆత్మ సంతృప్తి ఉందని టైటిల్ నిర్మల్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరు వారికి తోచినంత సాయం పేదలకు చేస్తే పేదరిక నిర్మూలనకు నాంది పలుకుదామని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అడిషనల్ డి ఎం హెచ్ ఓ ఖాదర్ వలీ సేవకు సహాయానికి కులము మతము లేదని నెల్లూరు అడిషనల్ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. శుక్రవారం కొండాయపాలెం ఆ బైండిగు హోప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ నిర్మల్ కుమార్ కులమతాలకతీతంగా 4 సంవత్సరాల నుంచి ప్రతినెల 300 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయలు విలువైన న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లు అందజేయడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వంతోపాటు దాతలు కూడా సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. నిర్మల్ కుమార్ మాట్లాడుతూ పబ్లిక్ రిలేషన్ ఆఫ్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లతోపాటు తమ సంస్థ పేదలకు అవసరమైన తోపుడు బండ్లు స్వయం ఉపాధికి కావాల్సిన సహకారం అందిస్తున్నామన్నారు. యువతను మత్తు మందులకు దూరం చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాము అన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండివచ్చిన వారికి న్యూట్రిషన్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయకళాశాల ప్రిన్సిపాల్ రజిని, జర్నలిస్టు జయప్రకాష్, క్రాంతి కుమార్. నిఖిల్. అన్నమయ్య. బాబు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా విషయంలో ఆందోళన వద్దు

- మండల వ్యవసాయాధికారి శ్రీహరి



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలో ఖరీప్ సీజన్‌కు గాను 3250 హెక్టార్ల లలో వరి పంటను సాగు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి శ్రీహరి తెలిపారు. ఇతర పంట లు మరో 46 హెక్టార్లలలో సాగు చేస్తున్నారు. మొత్తం 3696 హెక్టార్లలలో విస్తీర్ణంలో పంటలను సాగు చేస్తున్నారు. ఇందుకుగాను 1834 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వం ఇచ్చి మండలానికి 3068.92 మెట్రిక్ టన్నులు యూరియాను సరఫరా చేయడం జరిగింది. ఇందులో సొసైటీలకు 2216.545 రైతు సేవా కేంద్రాలకు 67.5 ప్రవేటు డీలర్లకు 784.87 మెట్రిక్ టన్నులు ఇప్పటి వరకు పంపిణి చేయడం జరిగింది. ఇంకా రైతులకు అవసరమైన యూరియాను త్వరితగతిన సరఫరా చేయనున్నట్లు జిల్లా వ్యవసా యాధికారి తెలియజేశారు. సోమవారం మండలానికి ఆర్సిఎప్ యూరియా రానున్నట్లు తెలిపారు. ఈ యూరియాను బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని సొసైటీలకు పంపిణి చేయనున్నామని అన్నారు. సోమవారం నుండి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండనుంది. రైతులు యూరియా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ ద్వారా తెలియ చేస్తున్నట్లు ఏఒ తెలిపారు.

## ఏడాది పాలన.. అభివృద్ధికి ఆలంబన- మంత్రి నారాయణ

- 46,50వ డివిజన్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి
- కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారంటూ వెల్లడి
- ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా లబ్ది - చంద్రబాబు అపారమైన అనుబవంతో పరిస్థితులు చక్కబడ్డాయి
- జగన్ ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదల కడుపు కొట్టింది
- ఆగిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం మంత్రి హామీ - కటారిపాలెంలోని కమ్యూనిటీ హాల్ ను ఆరు నెలల్లో అందుబాటులోకి తెస్తాం



**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు భరోసా కలిగిందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 46,50వ డివిజన్లలో కటారిపాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో నిర్వహించారు. ముందుగా డివిజన్‌కు విచ్చేసినటువంటి మంత్రి నారాయణకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. కూటమి పాలనలో ప్రశాంతంగా ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని, ప్రజల ఆనందానికి అవధులు లేవన్నారు. సుపరిపాలనలో తొలి అడుగుకు కార్యక్రమానికి ఎక్కడికి వెళ్లినా బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రతి ఇంటికి పార్టీలకు అతీతంగా లబ్ది చేయకూడదని మంత్రి చెప్పారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా ఉన్నాయని సంతోషంగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన చాలా బాగుందని ప్రజలు కితాబు ఇచ్చారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి మాటమీద నిలబడ్డ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని, ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుతున్నామన్నారు. తల్లికి వందనం చెప్పిన ప్రకారం అమలు చేశామని, అదే విధంగా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఆగష్టు నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20 వేల రూపాయలు అమలు చేయబోతున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధ, వికలాంగులకు, వితంతు, ఒంటరి, డయాలసిస్ పెన్షన్లకు పెన్షన్ ఇస్తున్నామని తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయుడుకి ఉన్నటువంటి అపార అనుభవంతో పరిస్థితులు చక్కబడ్డాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లు మూసేసి రెండు లక్షల మంది పేదలు కడుపు కొట్టిందని ఆయన మండిపడ్డారు. అభివృద్ధి ఎక్కడికక్కడ నిలిచిపోయిందని ఆగిపోయిన పనులన్నీ తిరిగి కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందని తెలిపారు. నెల్లూరు కటారిపాలెంలో పేదల కోసం చేపట్టిన కమ్యూనిటీ హాల్ పనులు ఆపేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ఆరు నెలల్లో కమ్యూనిటీ హాల్‌ను పూర్తి చేసి అందుబాటులోకి తెస్తానని ఆయన హామీ ఇచ్చారు. నెల్లూరులో 50 కోట్లతో డ్రైన్లు, కాలువల పనులకు ప్రారంభిస్తామన్నారు. హామీలన్నీ 100 శాతం నెరవేరుస్తామని మంత్రి నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ మహేంద్రారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు కపిర శ్రీనివాస్, సత్యనాగేశ్వరరావు, కో క్లస్టర్ ఖాదర్ భాషా, టీడీపీ మహిళా నాయకురాలు కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతను నివారించండి

### సిపిఎం నాయకులు డిమాండ్



**బుచ్చి జులై 12 ప్రభాతవార్త :** జిల్లాలో వరి పంట సాగు విస్తారంగా జరుగుతోంది. రైతుల అవసరాలకు తగ్గట్టుగా యూరియా సప్లయ్ లేకపోవడంతో రైతాంగం త్రీవ ఆందోళన చెందుతున్నారని సిపిఎం నాయకులు ముత్యాల గురునాథం, చల్లకొలుసు మల్లికార్జున ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం పార్టీ కార్యాయలంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు ప్రభుత్వం రెండో పంటకు 3 లక్షలా 50 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తామని తెలిపారు. దీంతో జిల్లా రైతులు సంతోషించి వరి పంట సాగు చేసేందుకు పూనుకున్నారని తెలిపారు. ఇప్పటికే సుమారు రెండు లక్షల ఎకరాల్లో వరి నాట్లు పూర్తి చేసుకున్నారని వారు తెలిపారు. మరో 2 లక్షల ఎకరాలు సిద్దంగా ఉన్నాయి. కాని రైతుల డిమాండ్‌కు తగ్గట్టుగా యూరియాతో పాటు కాంప్లెక్స్ ఎరువులు అవసరం. కానీ రైతుల డిమాండ్ కు తగ్గట్టుగా ఎరువుల దుఖాణాల్లో రసాయనిక ఎరువులు అందుబాటులో లేక అరకొరా వస్తున్న యూరియాకి రైతులు రోజులు తరబడి క్యూలైన్లు ఉండాల్సి వస్తుంది. కూటమి ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని సకాలంలో రైతులకు ఎరువులు అందించాలని వారు డిమాండ్ చేశారు.

## పిఎసి కమిటీ ఏర్పాటు చేసి డబ్బులు దండుకుంటున్నారు

**పీఏసీ కమిటీ అంటే ప్రసన్న, అనిల్, చలపతి**
**వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి వీళ్ళకు లేదు**
**సీఎం రిలీఫ్ ఫండ్ లోను డబ్బులు దండుకున్న చరిత్ర ప్రసన్నది**
**నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు జి రాజా విమర్శలు**



**నెల్లూరు రూరల్, జూలై 12, ప్రభాతవార్త :** నెల్లూరులో వైసిపి నాయకులు కొత్త రకం డ్రామా మొదలుపెట్టారని, పి ఎ సి కమిటీ ఒకటి ఏర్పాటు చేసి డబ్బులు దండుకుంటూ లేని సమస్యలను సృష్టిస్తున్నారని, పి ఎ సి అంటే ప్రసన్న, అనిల్, చలపతి అని వివరించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిపై వారే అనుచిత వ్యాఖ్యలు చేసి తిరిగి సింపతి డ్రామాలు ఆడుతున్నారని కోవూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షులు జి.రాజా విమర్శించారు. కొడవలూరులో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్ రెడ్డి.. సింపతీ డ్రామాలు ఆడుతూ వచ్చే పోయే వారిని డబ్బులు అడుగుతున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో అనిల్ కుమార్ యాదవ్ ఒక బెట్టింగ్ రాజా అని దుయ్యబడ్డారు. వేమిరెడ్డి దంపతులను విమర్శించే స్థాయి అనిల్ కు లేదని, వారిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని వ్యాఖ్యానించారు. గతంలో వేమిరెడ్డి దంపతుల దగ్గర డబ్బులు తీసుకున్నది వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. వీరి చలపతి స్థాయి జిల్లాలో అందరికీ తెలుసు అని, బ్రోకరిజంలో, దోపిడీలో చలపతిని మించిన వారు లేరన్నారు. గతంలో పోలంరెడ్డి దినేష్ రెడ్డిని అనరాని మాటలు అన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. కొడవలూరు మండలంలో ఇలాంటి దరిద్రుడు ఇంకొకడు లేరన్నారు. మీరు చేసిన తప్పులతో త్వరలోనే జైలుకు వెలతారన్నారు. ప్రసన్నను పరామర్శించేందుకు జగన్ వస్తున్నాడని, ఒక మహిళా ఎమ్మెల్యేను అత్యంత నీచంగా మాట్లాడిన ప్రసన్నను పరామర్శించడానికి వస్తున్న జగనుకు సిగ్గు శరం ఉండాలన్నారు. ప్రసన్న మాట్లాడిన మాటలు అనిల్ కుమార్ యాదవ్, వీరి చలపతి. వాళ్ళ ఇంట్లో మహిళలకు చూపించాలని కోరారు. మరోసారి వేమిరెడ్డి దంపతులపై విమర్శలు చేస్తే తరిమికొట్టే రోజులు వస్తాయన్నారు.

## కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం



**పెంచలకోన(రాపూరు), జూలై12ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకంగోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు, వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# సుపరిపాలనలో తొలిఅడుగుకు ప్రజలలో అనూహ్య స్పందన



**సంగం జులై 12 ప్రభాతవార్త** సంగం మండలంలోని పడమటి పాళెం,దువ్వూరు గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతు మం త్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశానుసారం సంగం మండలంలోని పడమటిపాళెం,దువ్వూరు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. పెన్షన్ 4 వేలు, తల్లికి వందనం ఇంట్లో ఉండే పిల్లలందరికి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్ళుగా చేసుకొని రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పడమటిపాళెం టిడిపి అధ్యక్షులు షేక్ రసూల్, మండల ఇంచార్జి కామేపల్లి వంశీకృష్ణ, గ్రామ నాయకులు బొపూరు సురేష్‌బాబు, బొపూరు వాసు ,నడవలి సునీల్, పరిబోయిన ప్రసాద్, తమలపాకుల లక్ష్మయ్య,షేక్ మహబూబాషా, దువ్వూరు నాయకులు గడ్డం హజరత్‌రెడ్డి, కొల్లా మోహన్,ఉప్పలమస్తానయ్య, మారెళ్ళ వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# లగడపాటి రామానాయుడు ప్రభుత్వ ఐటిఐ కళాశాలగా పేరు మారిన సంగం ప్రభుత్వం ఐటిఐ

**సంగం జులై 12 ప్రభాతవార్త** జిఓ నెంబర్ 239 విడుల చేసినన రాష్ట్ర ప్రభుత్వం. దేవాదాయశాఖ మంత్రి ఆనం చొరవతో అసంపూర్తిగా ఉన్న ల్యాంకో పౌండేషన్ బిల్డింగ్‌లను ఐటిఐకి ఇచ్చేందుకు ఒప్పుకున్న నిర్వాహకులు.ఈ విషయాన్ని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో పరిశీలించి పేరు మారుస్తు జిఓ విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం. సంగం ప్రభుత్వం ఐటిఐకి శాశ్వత భవనాలు ఏర్పడనున్నాయి. అధ్యాప కులు, విద్యార్థులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజలకు రీకాలింగ్ చంద్రబాబుస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించండి : కాకాణి పూజిత పిలుపు



**నెల్లూరు రూరల్ జులై 12, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలకు రీకాలింగ్ చంద్రబాబుస్ మ్యానిఫెస్టో పై అవగాహన కార్యక్రమాన్ని మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాణి పూజిత నిర్వహించారు. ఈ సందర్భ ంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి, ప్రజలలో తీసుకొని వెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నృసింహుని నిత్యాన్నదానానికి రూ.2,00,232



**పెంచలకోన(రాపూరు), జులై12ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి నిత్యాన్నదానానికి శనివారం రూ.2, 00,232 విరాళాన్ని భక్తులు అందజేశారు. నెల్లూరుకు చెందిన కీ.శే మాదల జానకీ రామ్ గారి జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని మాదల సూర్యవతి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు విరాళాన్ని వారి కుటుంబ సభ్యులు ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డికి ఆందజేశారు.

# కావలి మున్సిపాలిటీకి రాష్ట్రంలో 12వ స్థానం



**కావలి, రూరల్, జులై12, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఐవిఆర్ఎస్ పారిశుద్య ప్రజాభిప్రాయ సేకరణలో కావలి పురపాలకసంఘం 77 మున్సిపాలిటీలలో 12వస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగ కావలి మున్సి పల్ కమీషనర్ జి శ్రావణకుమార్ మాట్లాడారు.కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదేశాలమేరకు పట్టణంలో చేపట్టిన పరిశుద్య కార్యక్రమాలే ఈ విజయానికి కారణమని తెలిపాడు.భవిషత్‌లోను పారిశుద్యాన్ని మెరుగుపరచడానికి ప్రజల సహకారం కోరారు.

# ప్రభుత్వమే ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలు చేపట్టాలి



**కావలి, రూరల్, జులై12, ప్రభాతవార్త:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ఎంపిక ప్రభుత్వమే విద్యాశాఖద్వార చేపట్టి సమాజిక సర్వేలతో నిర్వహించి ఉపాధ్యాయులను ధరఖాస్తు చేసుకోమనే పద్దతిని రద్దు చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారధ తెలిపాడు.ఈసందర్భంగ శనివారం ఆమె మాట్లాడారు.ప్రతి ఏడాది సెప్టంబర్ 5వతేది సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగ జాతీయ,రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయి ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ప్రభుత్వాలు ప్రధానం చేస్తుంటాయని అన్నారు.సామాజిక సృష్టికర్తలైన ఉపాధ్యాయులకు ఇది దక్కాల్సి నగౌరవమేనన్నారు.కాలి ఈఅవార్డుల పురస్కారాల ఎంపిక ప్రక్రియ లోపబూయిష్టంగ వుందన్నారు.నేను ఉత్తమ ఉపాధ్యాయుడిని,ఉపాధ్యాయినిని మేము అర్హులమంటు ఎవరివారునే ధరఖాస్తు చేసు కోమనడం ఎబ్బట్టుగ వుంటుందని అన్నారు. అంతేకా కుండ ఎవరికివారు జైకొట్టుకున్నట్టువు ందన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం త్వరలో రాబోతు న్న తరుణంలో ఎదావిదిగ యదావిదిగ ప్రక్రియ ప్రారంభమైంది అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకోసం ధరఖాస్తు చేసుకోండని ప్రకటించడం జరిగిందన్నారు.ఈవ్యక్తిగత ధరఖాస్తుల ప్రకారం దేశ వ్యాప్తంగ జాలతీయ, రాష్ట్రస్థాయి,జిల్లా స్థాయిలోఉపాధ్యాయులు అవార్డులు రావాలంటే ఏమేమి కావాలో వాటిని సమకూర్చుకుంటు ధరఖాస్తు చేసుకుంటారు పరపతిని ఉపయోగిస్తారని అభిప్రాయ పడ్డారు.ఈఏడాదినుంచి ఈప్రక్రియను మార్చాలనివిద్యార్థులు,వారి తల్లిదండ్రులు,సామాజిక సర్వే రహస్యంగ జరపి అవార్డులకు ఎంపికచేయాలని వారు కోరుతున్నారన్నారు.వాస్తవంగ ఉత్వమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావాల్సిన ఎందరోధరఖాస్తు చేసుకొనే పద్దతికి ఇష్టపడక అన్ని అర్హతలు వుండికూడ మౌనంగ వుండిపోతున్నారన్నారు.రిటైర్ ఉపాధ్యాయులు,సమాజంలో గుర్తింపుపొందిన ఇప్పటికి సమాజం గౌరవిస్తున్న కొందరు వ్యక్తులతో విద్యాశాఖాదికారులతో ఒక కమిటివేసి సర్వే చేయించి మాత్రమే తగిన అర్హతలున్నవారికి మాత్రమే ఈసంవత్సరంనుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేయాలని పేర్కొన్నారు అవార్డ లకు వ్యక్తిగతంగ ధరకాస్తు చేసుకునే ప్రక్రియను మార్చి సమాజంలో ఉపాధ్యాయులకున్న గౌరవాన్ని నిలబె ట్టాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్‌కు వేతనాలు పెంచాలి



**కావలి, రూరల్, జులై12, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్‌కు వేతనాలు పెంచి కనీస వేతనం అమలుచేయాలని సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య తెలిపాడు.సిఐటియు అనుభంధప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ 3వ మహాసభ కావలి సిఐటియు కార్యాలయంలో శనివారం ఎ ఆదిలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు.ఈసమావేశంలో సిఐటియు నాయకులు పసుపులేటి మాట్లాడారు.స్కూల్ స్వీపర్స్‌కు పనిభారం చాలా ఎక్కువైందని జీతాలుమాత్రం చాలా తక్కువని 6వేల రూపాయల వేతనమిచ్చి పనులు ఎక్కువ చేయిస్తున్నారని తెలిపారు. వేతనాలు పెంచాలని కనీస వేతనం అవలు చేయాలని పోరాటాలు చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని స్కూలు స్వీపర్స్‌కు పనిభారం తగ్గించాలన్నారు.స్వీపర్స్ సమస్యల పరిష్కారం,వేతనాలు పెంచుకు నేందుకు ఐఖ్యంగ రాబోయే రోజుల్లో పోరాటాలు కొనసాగించాలని పోరాటి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలస్వీపర్స్ నూతన కమిటిని ఎన్నుకున్నా రు.అధ్యక్షులుగ ఎ ఆదిలక్ష్మి,కార్యదర్శిగ కె పద్మ,ఉపాధ్యక్షుడుగ ఎం సుభ,జాయింట్ కార్యదర్శి ఎం శోభ,కమిటి సభ్యులుగ పి వీరయ్య,ఎం మాచర్ల,ఇ తిరుపతమ్మలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈకార్యక్ర మంలో స్వీపర్స్ పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభంతో పొంచి ఉన్న ప్రమాదం



**బిట్రగుంట జులై 12 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ లోని యాదవపాలెంలోని నాలుగురోడ్ల కూడలిలో విద్యుత్ స్తంభంతో ప్రమాదం పొంచిఉంది. ఈ ప్రాంతంలో స్కూల్ బస్సులు, ఆటోలు ఇక్కడే నిలుస్తుండటంతో పిల్లలు అందరు ఇక్కడికి వచ్చి ఎక్కుతారు. ఇక్కడ ఉన్న కరెంటు స్తంభం తుప్పు పట్టి విరిగి పడేట్లుగా వుంది.దీంతో ఈ ప్రాంత వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైన ట్రాన్స్‌కో ఏఈ స్పందించి దెబ్బ తిన్న స్తంభం స్థానం లో వేరొకటి ఏర్పాటు చేయాల్సి నది గా కోరుతున్నారు.

# కొండబిట్రగుంట లో కోనేటిలో వ్యక్తి మృతి



**బిట్రగుంట జులై 12 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన కోనేరులో శనివారం విషాదం చోటు చేసుకుంది. బోగోలు కుమ్మరి వీధికి చెందిన పూర్ణచంద్ర(30) తాగునీటి కోసం వెళ్లి ప్రమాదవ శాత్తు కోనేటిలో జారిపడి మృతి చెందినట్లు స్థానికుల ద్వారా తెలిసింది. విషయం తెలుసుకున్న బిట్రగుంట ఎస్సై ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకొని శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

# బికె అగ్రహారం ప్రజల దాహార్తిని తీర్చేందుకై వంటేరు స్వీయ నిధులు



**జలదంకి, జులై12, ప్రభాతవార్త:** కావలి మాజీ శాసనసభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి తన స్వంత పంచాయతి బ్రాహ్మణక్రాక అగ్రహారం ప్రధానగ్రామ వాసుల దాహార్తిని తీర్చేందుకు నడుంబిగిం చారు గ్రామంలో వున్న ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పదకంకింద సరఫరా అయ్యే నీటిపదకం గత కొంతకాలంగ మరమ్మత్తులకు గురై మూలనపడింది.దీంతో ప్రజలకు త్రాగునీటి కష్టాలు ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.గత రెండు రోజులక్రితం స్వగ్రామానికి విచ్చేసిన వంటేరు వేణుగోపాలరెడ్డి దృష్టికి స్థానికులు తీసుకుపోయి పరిస్థితిని వివరించారు.దీంతో వెంటనే స్పందించి ఆయన ప్లాంటును పరిశీలిం చారు.వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్లాంటును పునరుద్దరించాలంటే ఎంతమేర నిధులు అవసరవ గౌతాయో అంచనాలను సిద్ధంచేయమని సర్పంచ్ ఇండ్ల సుధాకర్‌కు తెలియజేశాడు.మిషనరి,షెడ్ తదితరాల కు దాదాపు 3లక్షల వరకు ఖర్చు అవుతుందని సర్పంచ్ వంటేరుకు వివరించాడు.పంచాయతి ప్రజల త్రాగునీటిని తీర్చడమే తమ లక్ష్యం కాబట్టి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించాడు.గత రెండు రోజులనుంచి పనులు ప్రారంభమైనాయి.శనివారం వంటేరు వేణుగోపాలరెడ్డి పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగ కంప్లీట్‌చేసే నీటి సరఫరాకు చర్యలుతీసుకుంటామని ఈసందర్భంగ వంటేరు తెలియ జేశాడు.దీంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తంచేశారు.ఆయన ఉదారస్వభావాన్ని అందరు కొనియా డుతున్నారు.

# నెల్లూరు జిల్లా ఆగ్రోస్ కార్యాలయాన్ని పరిశీలించిన మాలేపాటి



**కావలి, రూరల్, జులై12, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డవలప్ మెంటు కార్పోరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు శనివారం నెల్లూరులోని రైల్వేఫీడర్స్ రోడ్‌నందుగల జిల్లా ఆగ్రోస్ కార్యాలయాన్ని పరిశీలిం చారు.ఈసందర్భంగ వ్యవసాయ యాత్రిక పరికరాలను పరిశీలి ంచి అనంతరం కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహిం చారు. ఈకార్యాలయంలో జరిగే కార్యకలాపాలను నిశితంగతెలుసుకొని సిబ్బందితో మాట్లాడి ఆగ్రోస్ అభివృద్ధికి తోడ్పాడు నందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆగ్రోస్‌సంస్థ జిల్లా మేనేజర్ డి విద్యా సాగర్, కార్యాలయ సిబ్బంది బి శ్రీనివాసులు,ప్రసాద్‌రావువైఎన్ మూర్తి,కరిముల్లా, మన్సూర్, జగదీస్,లక్ష్మిలు పాల్గొన్నారు.

# సురేష్‌బాబు చిత్రపటానికి నివాళులర్పించిన బొట్లగుంట



**కావలి, రూరల్, జులలై12, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చౌదరిపాళెం తెలుగుదేశంపార్టి పసుపు సైనికుడు మారెళ్ళ సురేష్‌బాబు ఉత్తరక్రియలు శనివారం చౌదరి పాళెంలో జరిగింది.ఈసందర్భంగ టిడిపి సీనియర్ నాయ కుడు, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు పాల్గొని సురేష్‌బాబు చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు.ఆయన కుటుంభ సభ్యులకు ప్రగాఢసానుబూతిని తెలియజేశారు.

# వైభవంగా అమ్మవారికి పూజలు



**కోవూరు జులై 12 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో ఆషాఢ మాస పర్వదినం సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గోరింటాకుతో ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఛైర్మన్ సీహెచ్ వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు సీహెచ్ వెంకటసుబ్బయ్య , ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి రమేష్‌బాబులు ఉన్నారు. అనంతరం అమ్మవారికి పల్లకి సేవ కార్యక్రమం కన్నులపండువగా చేపట్టారు.

# వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జులై 12 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, కోదండరామ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పోలుదాసు వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.

# సోలార్‌పై వినియోగదారులు మరింత అవగాహన చేసుకోవాలి



**కోవూరు జులై 12 ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్యఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి తెలిపారు. కోవూరులోని నేతాజీ నగర్‌లో ఉన్న ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం కూడా సబ్సిడీ నిధులు అందజేస్తుందన్నారు. దీనిని ఏర్పాటు చేసుకోవడం వలన వినియోగదారుడు బిల్లుల్లో పూర్తిగా కట్టవలసిన అమౌంట్ తగ్గి తిరిగి వినియోగదారునికే నిధులు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ పథకంపై విద్యుత్ వినియోగదారులు అవగాహన చేసుకుని ఏర్పాటు చేసుకోవాలన్నారు.

# పోలీస్‌స్టేషన్ ఎదుట మహిళల బైఠాయింపు



**ఆత్మకూరు, జులై12, ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని రెండవ వార్డు పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాల మహిళలు శనివారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. వివరాల్లోకి వెళితే వెంకట్రావుపల్లి ప్రాంతానికి చెందిన పాత, కొత్త తెలుగుదేశంపార్టీ వర్గాల మధ్య గడపగడపకు కరపత్రాలు పంచే సమయంలో ఇటీవల గొడవ నెలకొంది. ఆ గొడవ నేపథ్యంలో టిడిపికి చెందిన విజయ్ అనే యువకుడిపై ఇటీవల వైఎస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశంలోకి చేరిన వైసిపి కౌన్సిలర్ శివకోటారెడ్డి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. కౌన్సిలర్‌కూడా తమను బూతులతో , కులం పేరుతో దూషించాడని అక్కడ మహిళలు కూడా వార్డు కౌన్సిలర్ శివకోటారెడ్డి పై ఫిర్యాదు చేశారు. వార్డు కౌన్సిలర్‌ను పోలీస్‌స్టేషన్‌కు పిలవకుండా అతన్నివిచారించకుండా మూడు రోజులైనా పోలీసులు స్పందించలేదని ఆరోపిస్తూ గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ , బిసి మహిళలు ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి తమకు న్యాయం చేయాలంటూ పోలీస్‌స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. విషయం తెలిసి అక్కడికి చేరుకున్న ఆత్మకూరు ఎస్ఐ జిలానీ వీరిని సర్దుబాటు చేసి తగు న్యాయం చేస్తానని చెప్పడంతో మహిళలు తమ నిరసన విరమించారు. తమ ఫిర్యాదుపై స్పందించి తమకు న్యాయం చేయకపోతే జిల్లా ఎస్పీని కూడా కలుస్తామన్నారు. ఇద్దరి ఫిర్యాదులను పరిశీలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ రోజవు పోలీస్‌స్టేషన్ చేరుకొని తమ ఆవేదన తెలియపరచిన వారిలో బాధితులుగా ఉన్న విజయ్‌తోపాటు వారి కుటుంబ సభ్యులు బంధువులైన పాతపాటి ప్రమీల , కట్ట, ప్రసన్న , పాతపాటి వెంకటేశ్వర్లు, పాతపాటి రమేష్, కట్ట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అమలు కాని అంబేద్కర్ రాజ్యాంగం



**కోవూరు జులై 12 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎక్కడా కూడా అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదని, కేవలం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని వైసీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి, మాజీ డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. నెల్లూరులోని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల బుచ్చిరెడ్డిపాలెం గ్రామంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాజీ మంత్రిని అనరాని మాటలు అన్నారన్నారు. దీనిపై ఇటీవల జరిగిన వైసీపీ సమావేశంలో ప్రసన్నకుమార్‌రెడ్డి తెలియక కౌంటర్ ఇచ్చారని, ఇదేదో పెద్ద నేరంగా భావించి గతంలో జిల్లాలో ఎన్నడూ లేని విధంగా మాజీ మంత్రి ఇంటిపై దాడి చేసి భీభత్సం సృష్టించారన్నారు. గత ఆరు దశాబ్దాలుగా నల్లపరెడ్డి కుటుంబం రాష్ట్రంలో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. అటువంటి కుటుంబంపై ఈ విధంగా దాడిచేయడం మంచి పద్దతా అని ప్రశ్నించారు. ఎంతసేపటికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మతిలేని గగ్గోలు పెడుతున్న వారు తల్లి వయస్సు ఉన్న శ్రీలక్ష్మమ్మ కూడా మహిళే అనే విషయాన్ని మరచిపోతే ఎలా అన్నారు. మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి కూతవేటు దూరంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బంగ్లాలు, కార్యాలయాలు ఉన్నాయన్నారు. ఈ దాడి జరిగి ఐదు రోజులు కావస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటన్నారు. ఇక్కడ జరిగిన దమనకాండను రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ విదేశాల్లో ఉన్న వారు కూడా చూసి ముక్కున వేలు వేసుకుంటున్నారన్నారు. ఆప్కాఫ్ మాజీ ఛైర్మన్ కె. అనిల్‌బాబు మాట్లాడుతూ సముద్ర జలాలపై వేట సాగించి జీవనం సాగించే మత్స్యకారులకు రాజకీయ గుర్తింపు ఇచ్చింది అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. అటువంటి మత్స్యకారులకు జిల్లాలో జడ్పీ వైస్ ఛైర్మన్ పదవి ఇస్తే మూడు రోజుల క్రితం ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటికి వచ్చి మొసలి కన్నీరు కార్చిన జెడ్పీ వైస్ ఛైర్మన్ జయలక్ష్మి ప్యాకేజీలకు అమ్ముడుపోయి టీడీపీలో చేరారన్నారు. ఇటువంటి వారిని ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. శాసనమండలి సభ్యులు మేరిగ మురళి మాట్లాడుతూ వివాద రహితుడైన ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దుండగులు ఇటువంటి చర్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యానికే విఘాతం అన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు ఏపీఎల్‌డీఏ ఛైర్మన్ విజయకుమార్, జొన్నవాడ దేవస్థాన ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, జిల్లా యాక్టివ్ కార్యదర్శి సుబ్బారెడ్డి, బుచ్చి మండల పార్టీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# పాముకాటుతో మహిళ మృతి



**సీతారామపురం జులై 12 ప్రభాతవార్త :** పాముకాటుకు గురై మహిళ మృతి చెందిన ఘటన సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్దానికుల తెలిపిన వివరాల మేరకు సింగారెడ్డిపల్లి హరిజనవాడకు చెందిన అంకి పుష్పా (39) అనే మహిళా కూలి పనులు చేసుకుంటు జీవనం సాగిస్తుండేది. అదే క్రమంలో ఇటీవల తరచు వేపకాయాలు వేరుకొని అమ్ముకునేదని అందులో భాగంగా శనివారం గ్రామంలో వేపకాయాలు వేరుకొనేందుకు వెళ్ళగా అక్కడ పాము కాటకు గురి కావడంతో అధి గమనించిన స్దానికులు స్దానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు వైద్యులు తెలిపారు. రెండు నెలల క్రితమే ఆమె భర్త కూడా అనారోగ్య కారణంగా మృతి చెందాడు.ఈ ఘటనతో సింగారెడ్డిపల్లి హరిజనవాడలో విషాద చాయాలు అలముకున్నాయి.

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన



**సీతారామపురం జులై 12 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలో అయ్యవారిపల్లి హరిజన వాడకు చెందిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసా ధకుడుబుగ్గవరపు రత్నంకు సంబందించిన నాలుగు సెంట్లు స్దలంపై అదే గ్రామనికి చెందిన కట్టా వందనం అనే వ్యక్తి ఆయన సన్నిహితుడు అక్రమించేందుకు సిద్దమైన నేపద్యంలో భాగంగా శనివారం ఆ స్దలం వద్దకు వచ్చి స్దల యజమానిపై దౌర్జన్యంకి దిగాడని స్దల అనుభవ దారుడు ఆవేదన వ్యక్తం చేశారు.2002 సంవత్సరంలో అయ్యావారిపల్లిలోని సర్వేనెంబర్ 7 లో వున్న నాలుగు స్దలాన్ని ప్రభుత్వం బుగ్గవరపు రత్నంకి కేటాయించడం జరిగిందని ఎటువంటి ఆధారాలు లేకపోయినా కట్టా వందనం అనే వ్యక్తి ఆస్దలంపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించగా స్దానికులు అడ్డుకున్నారు. అంతే కాకుండా స్దలం అను భవ దారుడు అయిన బుగ్గవరపు రత్నం ఇది వరకే తనకు ప్రభుత్వం కేటాయించిన నాలుగు సెంట్లు స్దలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గ్రామానికి ఉప యోగ పడేలా ఏదైనా కమ్యూనిటి హాల్ లేదా అంబేద్కర్ భవనం సముదాయాలు వినియోగించడానికి స్దలాన్ని ఇచ్చే టట్లుగా గతంలో పలు సమావే శాలలో ప్రకటించినట్లు ఆయన తెలిపారు. అంబేద్కర్ ఆశయ స్దానంలో భాగంగా భవిష్యత్తులు నిర్మించ బోయే అంబేద్కర్ భవనం కోసం విచ్చిన స్దలంపై అక్రమార్కుల దౌర్జన్యాన్ని అణిచివేస్తే మండల రెవిన్యూ సిబ్బంది చొరవ తీసుకొని పూర్తి ధర్యాప్తు చేసి కబ్జా దారులపై చర్యలు తీసుకోవాలని స్దల అనుభవ దారుడు బుగ్గవరపు రత్నం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరన వ్యక్తం చేశాడు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం



**ముత్తుకూరు, జులై 12, ప్రభాతవార్త :** ముత్తుకూరు మండలంలోని మల్లూరు పంచాయి తీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమా న్ని శనివారం నిర్వహించారు. స్థానిక నాయకు డు నీలం రాంబాబు సర్వేపల్లి టిడిపి సమన్వ యకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యలపై ఆరా తీసిన రాజగోపాల్ రెడ్డి ఆరా తీసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి హామీని టీడీపీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని వెల్లడించారు. ఇప్పటికే పింఛన్ రూ.4 వేలకు పెంపు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మత్స్యకార భృతి పెంపు పథకాల అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ అమలులోకి రానున్నదని తెలిపారు. ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాలు, పీ4 కార్యక్రమంతో పేదల జీవితాల్లో సీఎం చంద్రబాబు నాయుడు వెలుగులు నింపుతున్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కూడా అద్భుత కార్యక్రమం ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకోవడంతో పాటు ప్రజల కష్టసుఖాలను తెలుసుకునే అవకాశం దక్కిందన్నారు. ప్రతి ఇంటికి వెళతాం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యనూ తెలుసుకుని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నీలం మల్లికార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం దేవాలయాల ఛైర్మన్ మామిడాల శ్రీనివాసులు, శంకర్, పెళ్లకూరు అనిల్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి అడుగు సూపర్ సెక్స్‌స్



**కలిగిరి, జులై12, ప్రభాత వార్త;** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే జనరంజక పాలన చేస్తూ ప్రజల్లో సూఫర్ సెక్సస్‌సాదించిందని కలిగిరి మండల టిడిపి అధ్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రమైన కలిగిరి పాతూరులో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమాన్ని స్దానిక నాయకులతో కలసి ప్రారంబించారు.ఈక్రమంలో ప్రతి ఇంటికీ వెళ్లి తెలుగుదేశం సంవత్సరకాలంలో ప్రజలకుచేసిన అబివృద్దిని వివరించారు.దీనితో ప్రజలుకూడా కూటమి ప్రభుత్వంలో అంతా మంచే జరుగుతుందని , కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వపథకాలు నేరుగా లబ్దిదారునికి చేరుతున్నా యన్నారు. ఈసందర్భంగా క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకరంగా చేపట్టిన తొలి అడుగు కార్యక్రమాన్ని ఉదయగిరి శాసన సబ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు కలిగిరి టౌనులో తొలిఅడుగు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వెళ్లిన ప్రతి చోటా ప్రజలనుండి మంచి స్పందన వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఎంతో నమ్మకాన్ని వ్యక్తపరుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జీ నిశ్వకర సురేష్, కొండపల్లి వెంకటేశ్వర్లు, కలిగిరి చెరువు ప్రసిడెంట్ నిశ్వంకర రామయ్య,కోఇన్చార్జీ గొబ్బిళ్ల రాంబాబు,కొండపల్లి వెంకట్రావు, తిరుమల శెట్టి సుబ్రమణ్యం,కొప్పోలు కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

## వింటేజ్ యాప్‌ను ప్రారంభించిన ఓవెల్ స్కూల్ యాజమాన్యం




**నెల్లూరు జూలై 12, ప్రభాతవార్త విద్య :** స్థానిక మాగుంట లేఔట్‌లోని ఓవెల్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్ వేణు, సీఈవో ఆర్ ప్రమీలలు ఈ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాప్ నర్సరీ నుండి ప్లస్ టు వరకు కొత్త విద్యా విధానానికి అనుగుణంగా రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థుల మేధస్సుకు ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థి అభివృద్ధి చెందాల్సిన అంశాలపై ఎంతో కచ్చితత్వంతో పనిచేసి, విద్యార్థి కార్యాచరణను విశ్లేషణ చేసి ప్రతి పరీక్ష, క్విజ్, అసైన్మెంట్ ట్రాక్ చేయడం ద్వారా విద్యార్థుల పనితీరు పురోగతి వివరణాత్మకంగా అందిస్తుందన్నారు. ఉపాధ్యాయుడిని విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే సమగ్ర బోధన అభ్యాసన పర్యావరణ వ్యవస్థను అందిస్తుందని తెలిపారు. ఈ యాప్‌తో పాటు ఒకటి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులకు ఉపయోగపడే సిలికాన్ లోరేట్ అనే మరో యాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిఎం మహదేవన్, ఈడి బాలు, డీజీఎంలు సుధాకర్, శ్రీనివాస్, రఫీ, మీనాక్షి, ఎక్ స్ట్రా మార్క్స్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ వి. వంశీ, క్లస్టర్ హెడ్ సూర్యతేజ, ఏజీఎం గంగాధర్, కళాశాల ఇన్చార్జి విద్య, ఓవెల్ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు నగరం నుంచి నారాయణ హాస్పిటల్‌కు ఉచిత బస్సు ప్రారంభం




**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త -వైద్యం** నెల్లూరు నగరం నుంచి నారాయణ హాస్పిటల్‌కు వచ్చే రోగుల సౌకర్యార్థం నారాయణ హాస్పిటల్ వారు ఉచిత బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లి దొరసానమ్మ మాట్లాడుతూ నెల్లూరు నగరం నుంచి నారాయణ హాస్పిటల్‌కు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్న పేషెంట్స్ కొరకు ఈ రోజు ఈ ఉచిత బస్సు సేవలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్ నుంచి నారాయణ హాస్పిటల్‌కు వచ్చేందుకు ఉదయం 8.30గంటల కు ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం వరకు ప్రతి రెండు గంటలకు ఒక సారి బస్సు అందుబాటులో ఉంటుందని, అలాగే నారాయణ హాస్పిటల్ నుంచి ఆత్మకూరు బస్టాండ్ వరకు రోగులను తిరిగి తీసుకెళ్లేందుకు మధ్యాహ్నం 2.30గంటలకు, 4గంటలకు ఈ సేవలను అందిస్తున్నామని, ఈ సేవలను పేషెంట్లు ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం నారాయణ హాస్పిటల్ ఆపరేషన్స్ హెడ్ రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత బస్సును కేవలం పేషెంట్ల కొరకు మాత్రమే ప్రారంభించామని, వైద్య సేవల కొరకు హాస్పిటల్‌కు వచ్చే రోగులు తమ వెంట ఆధార్ కార్డు/ ఆరోగ్యశ్రీ కార్డు/ బ్యాంకు పాస్ బుక్ తదితర ధృవీకరణ పత్రాలను తమ వెంట తీసుకునిరావాలని తెలిపారు. నారాయణ దంత వైద్యశాల ఆకడమిక్ డీన్ డాక్టర్ నువ్వుల శివకుమార్ మాట్లాడుతూ నెల్లూరు నగరం నుంచి నారాయణ వైద్య విద్యాసంస్థలకు వచ్చేందుకు ప్రస్తుతానికి ఆత్మకూరు బస్టాండ్ నుంచి ప్రారంభిం చామని, త్వరలోనే నగర శివారు ప్రాంతాల నుంచి కూడా అందుబాటులోనికి తీసకొస్తామని తెలిపారు. నారాయణ వైద్య విద్యాసంస్థల సీఎఫ్ఓ సురేష్ మాట్లాడుతూ ఇప్ప టికే ఎన్నో ఉచిత వైద్య సేవలను ప్రజలకు అందిస్తున్న నారాయణ హాఇస్పటల్ ఇప్పుడు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందని, ఈ ఉచిత బస్సు ఆత్మకూరు బస్టాండ్ నుంచి బోసుబొమ్మ, గాంధీబొమ్మ మీదుగా వీఆర్‌సీ నుంచి నారాయణ హాస్పిటల్ చేరుకుంటుందని, అలాగే హాస్పిటల్‌లో చూపించుకున్న వారిని తిరిగి సాయంత్రం తీసుకెళ్లడం జరుగుతుందని, రోగులకు ఈ సేవలను మరింత విస్తృతం చేసుందుకు త్వరలో ఇంకో బస్సును కూడా ప్రారంభిస్తామని తెలిపారు. నారాయణ హాస్పిటల్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మంజుప్రభ మాట్లాడుతూ ఇప్పటికే నారాయణ ఆరోగ్యమస్తు, నారాయణ శిశు సంరక్షణ, నారాయణ మాతృసేవా పథకం, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకాల ద్వారా ఎన్నో ఉచిత వైద్య సేవలను అందిస్తున్న నారాయణ హాస్పిటల్ రోగుల సౌకర్యార్థం ఈ ఉచిత బస్సును అందుబాటులోకి తీసుకొచ్చిందని, రోగులు తమ వెంట ఆధార్ కార్డు/ ఆరోగ్యశ్రీ కార్డు/ బ్యాంకు పాస్ బుక్ తదితర ధృవీకరణ పత్రాలను వెంట తెచ్చుకున్న యెడల ఎటువంటి ఇబ్బందులు వైద్య సేవలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఏజీఎంపీసీ శేఖర్‌రెడ్డి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.అరుణ్‌కాంత్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.















## నీటి తొట్టెల నిర్మాణం చేశారు.. డబ్బులు ఇవ్వడం మరిచారు

### కోవూరులో ఉపాధి హామీ పథకం తీరు ఇది



**కోవూరు జూలై 12 ప్రభాతవార్త :** ఈ వేసవి కాలం లో రాష్ట్రంలోని అన్ని ప్రధాన పంచాయతీ ప్రాం తాల్లో మూగజీవాల కొరకు నీటి తొట్టెలను నిర్మించాలని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు ఈ నీటి తొట్టె పనులను సంబంధిత ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో ఉపాధి హామీ పథకం అధికారులు ప్రతి పంచాయతీలో మూగ జీవాల కొరకు మంచినీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని చర్యలు చేపట్టారు. ఒక్కొక్క తొట్టికి 30 వేలు నిధులు చేయడం జరుగుతుందని ఆదేశాల్లో పేర్కొన్నారు. దీంతో కోవూరు మండలంలోని పాటూరు గంగవరం పంచాయతీలో యుద్ధప్రాతిపదికన రెండు మంచినీటి తొట్టెలను మూగ జీవాల కొరకు ఏర్పాటు చేశారు. ఈ పనులు పూర్తి చేసి రెండు నెలలు దాటినా ఇంతవరకు పనులు చేసిన కాంట్రాక్టర్‌కు నిధులు రాకపోవడం గమనార్హం. దీనిపై ఉపాధిహామీ పథకం కార్యాలయంలో వివరణకోరగా.. ప్రభుత్వం నుంచినిధులు విడుదల కాలేదని, విడుదలైతే చెల్లింస్తామని చెప్పం కొసమెరుపు..

## 22ఏళ్ల యువతికి అరుదైన ఊపిరితిత్తుల ఆపరేషన్

### స్టెంట్ వేసి ప్రాణాలు కాపాడిన మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు




**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త -వైద్యం** ఊపిరితిత్తులకు సంబంధించి అరుదైన చికిత్స అందించి 22 ఏళ్ళ యువతి ప్రాణాలను మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు కాపాడారు. జిల్లా చరిత్రలో తొలిసారిగా ఒక ప్రత్యేక శ్వాస నాళ చికిత్స చేసి 22 ఏళ్ళ యువతికి నూతన జీవితం అందించారు. దీనికి సంబంధించి నెల్లూరు రూరల్ పరిధిలోని మెడికల్ హాస్పిటల్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ కాటంరెడ్డి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ కడప జిల్లాలోని బుద్వేల్ ప్రాంతానికి చెందిన యువతికి తీవ్రమైన ఊపిరితిత్తి సమస్య, నిరంతరం దగ్గుతో హాస్పిటల్‌కు తీసుకువచ్చారన్నారు. పరీక్షల్లో ఆమె ఎడమ ఊపిరితిత్తి ప్రధాన నాళం టీబీ తర్వాత వచ్చిన సంక్లిష్టత వల్ల దాదాపు పూర్తిగా మూసుకుపోయిందని తేలిందని తమ వైద్యబృందం ఎంతో నైపుణ్యంతో, ఖచ్చితత్వంతో కూడిన చికిత్సను చేశామన్నారు. మొదట మూసుకుపోయిన ఆ నాళాన్ని రీకనలైజేషన్ ద్వారా విజయవంతంగా తిరిగి తెరిచామన్నారు. ఆ తరువాత ఆ మార్గం ఎల్లప్పుడూ తెరిచి ఉండేలా సిలికాన్ స్టెంట్‌ను జాగ్రత్తగా అమర్చామని, దీని ఫలితంగా తక్షణమే ఆమె ఎడమ ఊపిరితిత్తికి గాలి అంది, శ్వాస సమస్య నుండి ఆమెకు గొప్ప ఉపశమనం లభించిందన్నారు. నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, ప్రకాశం జిల్లాల్లో ఇలాంటి అత్యాధునిక ఎయిర్వే చికిత్సను మొదటిసారి చేయడం మాకు ఎంతో గర్వంగా ఉందని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ ప్రక్రియకు అత్యంత ఖచ్చితత్వం, ప్రత్యేక పరికరాలు అవసరమని పెద్ద నగరాలకు వెళ్లకుండానే ఇక్కడే ఇలాంటి ఉన్నత స్థాయి చికిత్సను అందించగలుగుతున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆయువతీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఊపిరి పీల్చుకుంటూ ఆరోగ్యంగా ఉంది. ఈ అద్భుతమైన విజయవంతో మెడికవర్ హాస్పిటల్ నెల్లూరు జిల్లాలో ఊపిరితిత్తులు, శ్వాసనాళ సంబంధిత అత్యాధునిక చికిత్సలను అందించడంలో విశ్వసనీయ కేంద్రంగా నిలుస్తోందన్నారు. ఈ మీడియా సమావేశంలో క్లస్టర్ హెడ్ జి.రంజిత్ రెడ్డి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సెంటర్ హెడ్ లావణ్య, క్యాన్సర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ పవన్, డాక్టర్ రంగనాథన్ తదితరులు పాల్గొన్నారు.

### రెడ్ క్రాస్ లో చేసిన సేవలకు గోల్డ్ మెడల్ అవార్డు అందుకున్న

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఘన సత్కారం



**నెల్లూరు రూరల్, జూలై 12, ప్రభాతవార్త** నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ అవార్డును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అందుకున్నారు. వైయస్ఆర్సీపీ రాష్ట్ర కార్యవర్గ సంయుక్త కార్యదర్శి పెర్నెటి కోటేశ్వర రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కలిసి అభినందనలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్‌గా గతంలో జిల్లా ప్రజలకు ఎన్నో విలువైన సేవలు అందించారని పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి తెలిపారు. నిద్రావ్యస్తలో ఉన్న రెడ్ క్రాస్‌ను చంద్రశేఖర్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత అనేక ప్రాజెక్టులను తీసుకువచ్చి రెడ్ క్రాస్‌ను జిల్లా ప్రజలకు చేరువ చేశారని గుర్తు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి సమయంలో రెడ్ క్రాస్ చైర్మన్‌గా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ముందుండి ఎంతోమందికి ప్లాస్మా, ఆక్సిజన్ సిలిండర్లు అందజేయడం, యాచకులు, నిరాశ్రయులకు భోజనాలు అందించారు. కోవిడ్‌తో మరణించిన వారికి దహన సంస్కారాలు చేయడం ఇలా ఎన్నో సేవలు చేసి జిల్లా రెడ్ క్రాస్‌కు దేశ స్థాయిలో గుర్తింపు తీసు కువచ్చారని కొనియాడారు. గతంలో జిల్లా రెడ్ క్రాస్‌కు రాష్ట్రపతి అవార్డు లభించడం కూడా పర్వ త రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చేసిన కృషి ఫలిత మేనన్నారు. అలాగే ఎమ్మెల్సీగా ఉపాధ్యాయులకు ఎన్నో సేవలు అందిస్తునే వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్చార్జిగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నెల్లూరు నగర నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల పోరాటంచేస్తూ ప్రజలపక్షాన నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ యువ జన విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి చీదెళ్ల కిషన్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కృష్ణారెడ్డి, వైఎస్ ఆర్సిపి జోనల్ మహిళా అధ్య క్షురాలు మొయిళ్ళ గౌరీ, 50వ డివిజన్ కార్పొరేటర్‌జయలక్ష్మి, వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయ కులుమొయిళ్ళ సురే ష్, 3,11,52 డివిజన్ ఇన్‌చా ర్జులు, నారా యణరెడ్డి, మహేష్ యాదవ్, మహ బూబ్‌బాషా, వైఎస్ ఆర్సిపి నాయకులు దిలీప్ రెడ్డి, మదు రెడ్డి, వినోద్ రెడ్డి, IACE కోచింగ్ సెంటర్ అధినేత భక్తవత్సల రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ



**నెల్లూరు రూరల్, జూలై 12, ప్రభాతవార్త** ఇటీవల తెలుగుదేశం పార్టీ గుండాల దాడిలో మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇల్లు విధ్వంశానికి గురవడంతో నెల్లూరు కొండాయపాలెం గేట్ సెంటర్‌లో ప్రసన్నకుమార్ రెడ్డి నివాసంలో మాజీమంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి పలు విషయాలు చర్చించారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగి 5 రోజులు కావస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగానికి వైఎస్ఆర్సిపి ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం ఎలాంటి విచారణ చేపట్టకపోవడంపై పోలీసు వ్యవస్థ పనితీరును ప్రజలు గమనిస్తున్నారని వైఎస్ఆర్సిపి సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ పాలన అమలు చేస్తూ వైయస్సార్సీపి నేతలపై అక్రమ కేసులు బనాయించడం వారిపై దాడులకు తెగబడడంవారి ఆస్తుల విధ్వంసానికి పాల్పడడం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన్నారు. నెల్లూరులో టిడిపికి ఒక న్యాయం వైఎస్ఆర్ సీపీకి మరో న్యాయాన్ని అమలు చేస్తు అధికారులు విభజించి పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.